



WWW.VIJAYAKERATAM.COM

RNI: APTEL/2010/34724

తెలుగు దినపత్రిక

# విజయ కెరటం

నిజం మా ధ్యేయం - ప్రజలే మా లక్ష్యం

VIJAYA KERATAM TELUGU DAILY




సెప్టెంబర్ 9 బుధవారం 2026 | సంపుటి : 18 | సంచిక : 217 | పేజీలు : 4 | వెల రూ. 2.00/- | ఎడిటర్ : యం.డి.మక్సూద్ అహ్మద్

WEDNESDAY SEPTEMBER 9 2026 | VOL:18 | ISSUE: 217 | PAGES:4 | Rs. 2:00 | EDITOR:MD. MaKsood Ahmed

# మోడీ ఓటమే కమ్యూనిస్టుల విజయం

### మళ్లీ అధికారం కోసం 'సర్'పేరుతో బీజేపీ కుట్రలు

### రైతుల కోసం జీవితాన్ని ధారపోసిన నాయకుడు సారంపల్లి?పేదలకు అండదండ ఎర్రజెండా

### వారికోసం పోరాడేది కమ్యూనిస్టులే : సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

### ప్రజల్ని విభజిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ వంతపాడుతున్న కేంద్ర ఎన్నికల సంఘం

### సకలగుణ సంపన్నుడు సారంపల్లి: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



కేంద్రంలో నరేంద్రమోడీ సర్కారు ఓటమే కమ్యూనిస్టుల విజయం అని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. దానికోసం వారు శక్తివంచన లేకుండా కష్టపడుతున్నారని చెప్పారు. పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే అని స్పష్టంచేశారు. కమ్యూనిస్టులు ఏనాడూ ఓట్లు, సీట్లను పట్టించుకోలేదనీ, వారి లక్ష్యం పేదల పక్షాన నిలవడమే అని చెప్పారు. సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారంనాడిక్కడి రవీంద్రభారతిలో రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అధ్యక్షతన అఖిల భారత కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షులు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ జరిగింది. దానికి సీఎం ఏ రేవంత్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మరో ముఖ్య అతిధిగా సీపీఐ(ఎం) మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్‌కరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. సారంపల్లి మల్లారెడ్డి విజ్ఞానాన్ని కొనియాడారు. నడుస్తున్న ఎన్‌సైక్లోపిడియా అని కితాబు ఇచ్చారు. రైతాంగం కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడు అని ప్రసంసించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఎన్నికల్లో కలిసినా కలవకపోయినా.. కమ్యూనిస్టుల పోరాటం కాంగ్రెస్ పార్టీకి ఉపయోగపడిందని చెప్పారు. అందనం కలసి దేశంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందిని చెప్పారు. నిన్న మొన్నటి వరకు మత రాజకీయాలను నమ్ముకున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు ఆ తర్వాత సీబీఐ, ఈడీ వంటి స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థల్ని వాడుకొని అధికారంలోకి వచ్చేలా వ్యూహాలు రూపొందించారని చెప్పారు. ఇప్పుడు ఆ అంశాలను ప్రజలను పట్టించుకోవట్లేదని గమనించి, ప్రజా స్వామ్య యుతంగా ఎన్నికల్లో గెలవలేమని గ్రహించి 'సర్' పేరుతో బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగిస్తున్నారని చెప్పారు. కేవలం మైనార్టీల ఓట్లను మాత్రమే టార్గెట్ చేయట్లేదనీ, ఎస్సీ, ఎస్టీ ఓట్లను తొలగించే చర్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారని అన్నారు. పశ్చిమబెంగాల్ లో చేసినట్టే తెలంగాణలో చేస్తామని బీజేపీ నాయకులు బరితెగించి మాట్లాడుతున్నారని విమర్శించారు. 2014 నుంచి 2023 వరకు వరుస ఎన్నికల్లో బూత్ ల వారీగా ప్రతిపక్షాలకు పోలైన ఓట్లను గమనించి, వాటిని తొలగిస్తున్నారని చెప్పారు. దీనికోసం ప్రయివేటు ఏజెన్సీలను పెట్టి సర్వేలు చేయించి క్రమపద్ధతిలో ఓట్లు తొలగిస్తున్నారన్నారు.

(మిగతా 2వ పేజీలో..)

## నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం

### వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు

### వడోదరాను మళ్లీ అపరిశుభ్రం కానివ్వబోమని సంకల్పం తీసుకోవాలన్న మోదీ

### మోదీ కార్యక్రమానికి బుక్‌మైషో ద్వారా రిజిస్ట్రేషన్లు.. గంటలోనే సీట్లు ఫుల్

గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. నేడు మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో జరిగిన 'నమో 4 వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "నిన్న నేను ఒక వీడియో చూశాను. నా వడోదరాను చూసి నా ఛాతీ గర్వంతో ఉప్పొంగిపోయింది. అద్భుతం!" అంటూ నగర ప్రజల భాగస్వామ్యాన్ని కొనియాడారు. తన పర్యటనకు ముందు నగరం మొత్తం ఒక ప్రజా ఉద్యమంలా మారి శుభ్రత



(మిగతా 2వ పేజీలో..)

## తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ సైగ... భగ్గుమన్న డీఎంకే

### తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ సైగలపై తీవ్ర వివాదం

### స్టాలిన్ దవడ పగిలిందంటూ ఎగతాళి చేశారని డీఎంకే ఆరోపణ

### విజయ్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించేందుకు స్పీకర్ నిరాకరణ

### సభలో గౌరవం లోపించిందంటూ స్టాలిన్ వ్యాఖ్య

తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి విజయ్ చేసిన ఒక సైగ తీవ్ర రాజకీయ



(మిగతా 2వ పేజీలో..)

## రాయ్‌బరేలీలో రాహుల్ గాంధీ.. నేటి నుంచి రెండు రోజుల పర్యటన

### జిల్లా అభివృద్ధి కమిటీ (దిశ) సమావేశానికి అధ్యక్షత వహించనున్న రాహుల్ గాంధీ

### శివ్‌గఢ్, మహారాజ్‌గంజ్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల సందర్శన

### యూపీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకున్న పర్యటన

లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ నేడు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రాయ్‌బరేలీ పార్లమెంటరీ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇందులో భాగంగా జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు తీరును రాహుల్ సమీక్షించనున్నారు. ముఖ్యంగా ఇటీవల సంభవించిన వరదల వల్ల ప్రభావితమైన ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులపై అధికారులను ఆరా తీయనున్నారు. అమేథీ ఎంపీ కిశోరీ లాల్ శర్మ అధ్యక్షతన గతంలో జరిగిన 'దిశ' సమావేశం అనంతరం చేపట్టిన చర్యలపై అధికారులు ఇప్పటికే నివేదికలు సిద్ధం చేశారు.

(మిగతా 2వ పేజీలో..)



## సెప్టెంబర్ 10న 'చలో హైదరాబాద్'.. ఉద్యోగుల మహాధర్నా

**హైదరాబాద్, సెప్టెంబర్ 8: విజయ కెరటం ప్రతినిధి**

తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి (TGEJAC) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో 'చలో హైదరాబాద్ -- మహాధర్నా' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని TGEJAC నాయకులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా సమాహార శాఖల ఆధ్వర్యంలో 'లంచ్ అవర్ డెమోన్స్ట్రేషన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యోగుల ప్రధాన సమస్యలైన PRC అమలు, 6 DA\T విడుదల, జూూ రద్దు చేసి OPS అమలు, GPF బకాయిల చెల్లింపు, జుసూ పథకం ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై ప్రభుత్వం స్పందించాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేశాయి. సెప్టెంబర్ 10న జరిగే మహాధర్నాను విజయవంతం చేసేందుకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలిరావాలని ు+జుజీూజ నాయకులు కోరారు.



## కేసీఆర్‌ను చంపే కుట్ర జరుగుతోంది'.. కేటీఆర్ సంచలన ఆరోపణలు

### కాంగ్రెస్ చేపట్టిన ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి కార్యక్రమంపై కేటీఆర్ ధ్వజం

### ప్రభుత్వంపై డైవర్షన్ రాజకీయాల ఆరోపణ

### దళిత, గిరిజన హామీలు అమలు చేయాలని డిమాండ్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ శ్రేణులు కుట్రపూరితంగా హత్యాయత్నం చేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి పేరుతో కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని మండిపడ్డారు. ఫాంహౌస్‌కు వెళుతున్న తమను అరెస్ట్ చేసి బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

(మిగతా 2వ పేజీలో..)





విజయకెరటం
తెలుగు దినపత్రిక

## సం పా దకీయం

**తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల సందర్భంగా రచ్చ వాతావరణం రాష్ట్ర రాజకీయాల్లోని ఉద్రిక్తతను స్పష్టంగా చూపించింది.**

అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, బీజేపీ మధ్య జరిగిన ఈ సంఘర్షణ సభ లోపల, బయట రెండు చోట్లా వ్యాపించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు "కాంగ్రెస్ 1,000 రోజుల్లో హామీలు అమలు చేయలేదు" అనే నినాదాలతో నలుపు టీ-షర్టులు ధరించి అసెంబ్లీకి వచ్చారు. పోలీసులు స్పీకర్ ఆదేశాల మేరకు నినాదాలు ఉన్న టీ-షర్టులతో ప్రవేశాన్ని అడ్డుకున్నారు. దీంతో గేటు వద్ద తోపులాట మొదలైంది. కేటీఆర్, హరీష్ రావు సహా మిగతా నాయకులను అరెస్ట్ చేసి తెలంగాణ భవన్‌కు తరలించారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మా రెడ్డి ఎమ్మెల్యేల చీర పోలీసులు లాగారంటూ ఆరోపించారు. కొందరు నాయకులు టీ-షర్టులు తీసేసి బనియన్లతో ప్రవేశించాలని ప్రయత్నించారు.ఈ ఘటనపై బీఆర్ఎస్ "ప్రజాప్రతినిధులపై దౌర్జన్యం, మహిళల ఎమ్మెల్యేలను అవమానించారని ఆరోపించగా.. పోలీసులు,ప్రభుత్వం "డ్రెస్ కోడ్ ఉల్లంఘన, బలవంతంగా ప్రవేశం, మహిళా పోలీసులపై దాడి" అని కేసులు నమోదు చేశారు.

సభ లోపల:

బీజేపీ 22ఏ భూముల నిరసన

సభ ప్రారంభం కాగానే బీజేపీ ఎమ్మెల్యేలు సెక్షన్ 22ఏ (నిషేధిత భూముల జాబితా) అంశంపై నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. ప్రైవేట్, పట్టా భూములు పెద్ద ఎత్తున ఈ జాబితాలో చేరి రిజిస్ట్రేషన్లు ఆగిపోవడం, బ్యాంకు రుణాలు నిలిచిపోవడం వంటి సమస్యలపై సిట్టింగ్ జడ్జి విచారణకు డిమాండ్ చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు చర్చకు సిద్ధమని చెప్పినప్పటికీ నిరసన కొనసాగడంతో సభను 15 నిమిషాలు వాయిదా వేశారు. తర్వాత బీజేపీ వాకౌట్ చేసింది. తాతా మధు వ్యాఖ్యల తర్వాత పరిణామాలు మరింత ఉద్రిక్తంగా మారాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపంచారు అధికార పక్ష నేతలు. సీఎం రేవంత్ రెడ్డి దీన్ని "ప్రజాస్వామ్యానికి చీకటి రోజు" అని అభివర్ణించి, కేసీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. స్పీకర్ సభలో కంటతడి పెట్టారు. తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. రెండో రోజు కూడా బీఆర్ఎస్ నిరసనలు కొనసాగాయి. ఈ రచ్చ కేవలం డ్రెస్ కోడ్ లేదా ఒక అంశం వల్ల కాదు. కాంగ్రెస్ హామీల అమలు ఉద్యోగాలు, రైతు సమస్యలు, నీటి హక్కులపై ఒత్తిడి పెంచాలని బీఆర్ఎస్ చూసింది. బీజేపీ 22ఏ భూముల వివాదం ద్వారా ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని ప్రయత్నించింది. కాంగ్రెస్ మాత్రం ఇది "రాజకీయ డ్రామా", బీఆర్ఎస్-బీజేపీ కలయిక అని ఎదురుదాడి చేస్తోంది. ఈ ఘటనలు ప్రజాస్వామ్య విలువలు, సభా గౌరవం, పోలీస్ ప్రవర్తన, మహిళా ప్రజాప్రతినిధుల రక్షణపై ప్రశ్నలు లేవనెత్తాయి. సభలో నిజమైన చర్చ జరగకుండా నిరసనలు ఆధిపత్యం చెలాయించాయి. ఇది తెలంగాణ రాజకీయాల్లో అధికార-ప్రతిపక్షం మధ్య విశ్వాసం లేమిని సూచిస్తోంది. సెప్టెంబర్ 12 వరకు కొనసాగే ఈ సమావేశాల్లో రానున్న రోజులు కూడా ఇలాంటి ఉద్రిక్తత కొనసాగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మొత్తంగా చూస్తే, ఈ రచ్చ ప్రజల సమస్యలపై నిజమైన చర్చకు బదులు రాజకీయ లాభనష్టాలు, ఇమేజ్ మేనేజ్‌మెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చినట్లు కనిపిస్తోంది.

**సమీ, సీనియర్ జర్నలిస్ట్.**

# మోడీ ఓటమే కమ్యూనిస్టుల విజయం

రాజ్యాంగబద్ధంగా స్వతంత్రంగా వ్యవహరించాల్సిన కేంద్ర ఎన్నికల కమిషన్ ను కూడా బీజేపీ రాజకీయాలకు వాడుకుంటున్నదని చెప్పారు. 'సర్' ప్రారంభానికి ముందు రాష్ట్రవ్యాప్తంగా పలు ఆందోళనలు చేసిన ప్రధాన ప్రతిపక్షం (బీఆర్ఎస్) ఇప్పుడు ఎందుకు ఒక్క మాటకూడా మాట్లాడట్లేదని ప్రశ్నించారు. దీనివెనుక బీజేపీ, బీఆర్ఎస్‌కు ఉన్న అవగాహనను కమ్యూనిస్టులు అర్థం చేసుకోవాలని కోరారు. ఓటు పేరుతో ఇప్పుడు పేద ప్రజల ప్రాథమిక హక్కులపైనే దాడి మొదలైందన్నారు. కమ్యూనిస్టులు లేవనెత్తిన ప్రతి సమస్యను అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పరిష్కరించిందని గుర్తుచేశారు. భూమిలేని నిరుపేదలకు కనీస కూలీ ఉండాలని కమ్యూనిస్టులు కొట్లాడితే, కాంగ్రెస్‌పార్టీ కనీస వేతన చట్టం తీసుకొచ్చిందనీ, దున్నేవాడికే భూమి నినాదంతో కమ్యూనిస్టులు పోరాడితే 24 లక్షల 56 వేల ఎకరాల అసైన్డ్ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం పంచిందన్నారు. వాటిలో 10 లక్షల ఎకరాలు ఆదివాసీల చేతుల్లో ఉన్నాయని చెప్పారు. గ్రామాల్లో పనులు లేక పేదలు ఇబ్బందులు పడుతుంటే, వారి పక్షాన కమ్యూనిస్టులు పోరాటాలు చేస్తే, కాంగ్రెస్‌పార్టీ ఉపాధి హామీ చట్టం ద్వారా పని కల్పించిందని గుర్తుచేశారు. పేదలు ఆకలితో ఉండొద్దని కమ్యూనిస్టులు గతంలో అంబలి కేంద్రాలు నడిపితే, దాని పరిష్కారం కోసం కాంగ్రెస్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ తీసుకొచ్చిందని చెప్పారు. పేదలకు సొంతిళ్లు కావాలని కమ్యూనిస్టులు పోరాటాలు చేస్తుంటే, తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను తెచ్చిందన్నారు. కమ్యూనిస్టులు పేదల పక్షాన కొట్లాడతారనీ, వారికి స్వీయ అజెండాలు ఉండవని చెప్పారు. ఆ పోరాటాల ద్వారా సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టంచేశారు. దేశానికి అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి నరేంద్రమోడీ అనీ, ఆయన ఓటమే కమ్యూనిస్టుల గెలుపు అని తెలిపారు. పేద ప్రజల ఓటు హక్కును కమ్యూనిస్టులు కాపాడాలని కోరారు.

సకలగుణ సంపన్నుడు సారంపల్లి :సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

సారంపల్లి మల్లారెడ్డి సకలగుణ సంపన్నుడు. ఆయనలో ఒక టీచరు. రైతు, ఇంజినీర్ కినిపిస్తాడు. నేను అసెంబ్లీలో వ్యవసాయం గురించి మాట్లాడేది మల్లారెడ్డి సలహాలు, సూచనలతోనే. సముద్రాన్ని చెంబులో ఎలా పట్టవచ్చో ఆయనకే తెలుసు. ప్రాజెక్టులు, నష్టాలు, కష్టాల గురించి తెలుసు. ఓంకార్ సమకాలీకులు. ప్రభుత్వ సంస్థకు మల్లారెడ్డి పేరు పెడతామనడం సంతోషకరం. ప్రొఫెసర్లు చెప్పలేని విషయాలు చెప్పేవారు. ఎర్రజెండాలన్నీ ఒకటి కావాలి. ఒకే భావంతో ఉన్న మనమంతా ప్రత్యామ్నాయం కమ్యూనిజమే అనేలా మారాలి

విలీనంగురించి మాట్లాడేవారు :సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య

రైతాంగ పోరాట యోధుడు సారంపల్లి మల్లారెడ్డి బతికుంటే సెప్టెంబరు 17 విలీన దినం గురించి తప్పకుండా మాట్లాడి ఉండేవారు. ఐలమ్మ వర్థంతిపై కూడా ప్రజలకు చైతన్యం కల్పించేవారు. వీర తెలంగాణ పోరాటం లేకుండా, భూస్వామ్య వ్యతిరేక ఉద్యమాలు లేకుండా నిజాం సంస్థానం దేశంలో విలీనం కాలేదు. కార్యక్రమంలో మంత్రి మహ్మద్ అజారుద్దీన్, ఎమ్మెల్యే మదన్‌సింగ్ ఠాకూర్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్రకార్యదర్శి పోటు రంగారావు, ఎంసీపీఐ(యూ) రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు గోవర్ధన్, ఎస్‌యూసీఐ(యూ) రాష్ట్రకార్యదర్శి సీహెచ్ మురహరి, ఆర్ఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి జానకిరాములు, సీపీఐఎంఎల్ లిబజరేన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజా, సీపీఐఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న ప్రసంగించారు. అలాగే వేదికపై సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు టి.జ్యోతి, రాష్టకార్యదర్శిర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి(మాజీ ఎమ్మెల్యే), పోతినేని సుదర్శన్‌రావు, జి నాగయ్య, నున్నా నాగేశ్వర్‌రావు, పాలడుగు భాస్కర్, టి సాగర్, ఎండీ అబ్బాస్, పి ప్రభాకర్, చుక్క రాములు, మల్లు లక్ష్మి, పి ప్రభాకర్, ఎండీ జహంగీర్‌తోపాటు దివంగత మల్లారెడ్డిభార్య భాగ్యలక్ష్మి, కుమారుడు వాసుదేవరెడ్డి తదితరులు ఉన్నారు.

'నా నాగేటి సాళ్లు' ఆవిష్కరణ

సారంపల్లి మల్లారెడ్డి స్వీయ రచన ' నా నాగేటి సాళ్లు' పుస్తకాన్ని ప్రకాష్‌కరత్ ఆవిష్కరించారు. ఈ పుస్తకావిష్క రణలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, నవతెలంగాణ సీజీఎం పి ప్రభాకర్, ఎడిటర్ రాంపల్లి రమేష్, బుక్‌హౌస్ ఎడిటర్ కె.ఆనందచారి, జీఎం వాసు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి ప్రమాదం : సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం

మల్లారెడ్డి రాష్ట్ర రైతంగానికి విస్తృత సేవలు అందించారు. రైతులు, ప్రజా సమస్యలపై లోతైన అవగాహన ఉండేది. దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉంది. సర్ పేరుతో బీజేపీ ప్రభుత్వం ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్నది. నాకు కూడా నోటీసు వచ్చింది. మీ తండ్రి పేరు సరిగ్గా లేదనీ, వివరాలు ఇవ్వాలని కోరింది. నేను పార్టీ నాయకుడిగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా పనిచేసిన నాకే ఈ పరిస్థితి, సాధారణ ప్రజల గురించి పట్టించుకుంటారా ? ఓటు రూపం మారుతున్నది. ఎన్నుకున్న వాళ్లను కొనేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. ఫిరాయింపుల చట్టం ఎందుకు పనికిరాకుండా పోతున్నది. ఎమ్మెల్యేలను టోకున కోనేస్తున్నారు. ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలను చీలుస్తూ బీజేపీ ప్రమాదకర రాజకీయ క్రీడను ఆడుతున్నది. ముస్లీంలు, దళితులు, గిరిజనులకు ఓటే లేకుండా చేసే కుట్రను 'సర్' తో చేస్తున్నారు.

'సర్'తో ప్రజల మధ్య విభజన :సీసీఐ(ఎం) మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్‌కరత్

కేంద్ర ఎన్నికల సంఘం నరేంద్రమోడీ ప్రభుత్వానికి తొత్తుగా పనిచేస్తున్నదని సీపీఐ(ఎం) మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్‌కరత్ అన్నారు. 'సర్' పేరుతో దేశంలో మూడోవంతు ఓటర్లను తొలగించే కుట్రలు జరుగుతున్నాయని హెచ్చరిం చారు. దీనివల్ల మైనార్టీలు, మెజారిటీ వర్గ ప్రజలు కాకుండా, ఓటు హక్కు ఉన్నవారు, అది లేనివారు అనే రెండు రకాల ప్రజా విభజన జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్, సంఘ్‌పరివార్ దేశంలో ప్రజాస్వామ్యం, సెక్యులరిజంను సవాలు చేస్తున్నాయని చెప్పారు. జనగణనను మతపరమైన విభజనకు వాడుకొనే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో 92 లక్షల ఓట్ల తొలగింపును చేపట్టారనీ, వయోజన ఓటు హక్కు ప్రమాదంలో పడిందని హెచ్చరించారు. బెంగాల్‌లో కూడా లక్షల మంది ఓట్లు తొల గించారనీ, వాటిలో ముస్లిం మైనార్టీలను టార్గెట్ చేశారని వివరించారు. ఢిల్లీలోనూ 33 శాతం ఓట్లు గల్లంతు చేశారని చెప్పారు. 'సర్' పేరుతో ఓ ప్రత్యేక సెక్షన్ ప్రజల్ని టార్గెట్ చేస్తున్నారన్నారు. ఓటుహక్కు తొలగింపు రాజ్యాంగ విరుద్ధమనీ, మోడీ సర్కార్ దాన్నే చేస్తున్నదని చెప్పారు. తెలుగురాష్ట్రాల్లో సారంపల్లి మల రైతాంగ సమస్యలపై వారిని మేల్కొలిపి, పరిష్కారాలకోసం దిక్సూచిగా నిలిచారన్నారు.

పరిశోధనా కేంద్రానికి సారంపల్లి పేరు -- సీఎం

మారుమూల ప్రాంతం నుంచి జాతీయ స్థాయి వరకు వెళ్లి రైతులకోసం తన జీవితాన్ని ధారపోసిన నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి మరణం రైతాంగానికి తీరని లోటు అని సీఎం చెప్పారు. రైతాంగ సమస్యపై అవగాహన, సంస్కారవంతంగా అంశాలను లేవనెత్తడంలో సారంపల్లికి సాటి లేరని ప్రసంసించారు. కౌలు రైతుల సమస్య, పంటలు గిట్టుబాటు ధర కోసం ఆయన ఎంతో పోరాడారనీ, భూమి సారం నుంచి పంట తీసేవరకు సమస్యను పూర్తిగా అర్థం చేసుకున్న ఎన్ సైక్లోపీడియా సారంపల్లి మల్లారెడ్డి అని చెప్పారు. ఆయన రాసిన పుస్తకాలు, లేవనెత్తిన అంశాలను దృష్టిలో పెట్టుకుని రైతాంగ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు. సారంపల్లి మల్లారెడ్డి గారి పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా ఏదైనా పరిశోధనా కేంద్రానికి ఆయన పేరు పెడతామన్నారు. దీనిపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం

కార్యక్రమాలు చేపట్టడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వడోదరాలోని ప్రతి కుటుంబంలో స్వచ్ఛతపై సరికొత్త వాతావరణాన్ని సృష్టించిందని పేర్కొన్నారు.ఈ స్వచ్ఛతా స్ఫూర్తిని రాబోయే పండుగలైన గణేశ్ చతుర్థి, నవరాత్రి, దీపావళి వరకు కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "ఈసారి గణపతి వచ్చినప్పుడు, ఆయన ఆశీస్సులన్నీ వడోదరాపైనే కురుస్తాయని నేను భావిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని కేవలం తాత్కాలికంగా కాకుండా, శాశ్వత పౌర నిబద్ధతగా మార్చుకోవాలని సూచించారు. "ఇప్పుడు మనం ఒక సంకల్పం తీసుకుందాం. వడోదరాను మళ్లీ అపరిశుభ్రంగా మారకుండా చూసుకుందాం" అని గుజరాతీలో ప్రజలను కోరారు.ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో వెస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ (డబ్ల్యూడీఎఫ్‌సీ), కొత్త రైల్వే సేవలు, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, గృహ నిర్మాణం, నీటి సరఫరా వంటివి ఉన్నాయి.వడోదరా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, పౌరులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, ఎన్జీవోలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా 20 లక్షల మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా, మోదీ కార్యక్రమానికి 'బుక్‌మైషో' ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్లు నిర్వహించగా, గంటలోనే అందుబాటులో ఉన్న సీట్లన్నీ నిండిపోవడం, మరో 42,000 మందికి పైగా వెయిటింగ్ లిస్ట్‌లో ఉండటం విశేషం.

## కేసీఆర్‌ను చంపే కుట్ర జరుగుతోంది'.. కేటీఆర్ సంచలన ఆరోపణలు

మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ నివాస ప్రాంగణం వరకు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు ఎలా అనుమతించారని కేటీఆర్ ప్రశ్నించారు. తమ సొంత ఇంటికి తాము వెళుతుంటే పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారో డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ శ్రేణుల దాడులను పట్టించుకోకుండా బీఆర్ఎస్ నేతలను మాత్రమే పోలీసులు లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. ప్రజల దృష్టిని ప్రభుత్వ వైఫల్యాల నుంచి మళ్లించేందుకే డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని అన్నారు. "డైవర్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ తప్ప రేవంత్‌రెడ్డికి మరో విద్య తెలియదు" అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ సమావేశాల సమయాన్ని ప్రజా సమస్యలపై ఉపయోగించాలని కేటీఆర్ సూచించారు. కేసీఆర్, బీఆర్ఎస్ నేతలను విమర్శించేందుకు సభను ఉపయోగించుకోవడం సరికాదన్నారు. ఇందుకోసం ఒక రోజు కేటాయించి.. మిగిలిన రోజుల్లో ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. దళితులపై ప్రభుత్వానికి నిజమైన ప్రేమ ఉంటే దళిత, గిరిజన డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని కేటీఆర్ కోరారు. దళితబంధు కింద ఒక్కొక్కరికి రూ.12 లక్షలు ఇస్తామని చెప్పి.. కనీసం రూ.12 పైసలు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని.. సరైన సమయం వచ్చినప్పుడు ఈ ప్రభుత్వానికి ప్రజలే సమాధానం చెబుతారని కేటీఆర్ అన్నారు.

## రాయ్‌బరేలీలో రాహుల్ గాంధీ.. నేటి నుంచి రెండు రోజుల పర్యటన

మొదటి పేజీ తరువాయి)

అనంతరం రాహుల్ గాంధీ శివ్‌గఢ్, మహారాజ్‌గంజ్ పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించనున్నారు. స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, వరద నష్టాన్ని స్వయంగా అంచనా వేయనున్నారు. ఉత్తరప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాహుల్ పర్యటన రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించేందుకు ఈ పర్యటన దోహదపడనుంది. కాగా, రాహుల్ గాంధీ చివరిసారిగా ఈ ఏడాది మే 19, 20 తేదీల్లో ఉత్తరప్రదేశ్‌లో పర్యటించారు. ఆ సమయంలో రాయ్‌బరేలీలోని బచ్‌రావాన్‌లో తన ఎంపీ నిధులతో నిర్మించిన కల్యాణ మండపాన్ని ఆయన ప్రారంభించారు.

## తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ సైగ... భగ్గుమన్న డీఎంకే

మొదటి పేజీ తరువాయి)

దుమారం రేపింది. మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌ను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు, సైగలపై డీఎంకే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది 'బాడీ షేమింగ్' కిందకే వస్తుందని ఆరోపిస్తూ ఆ పార్టీ సభ్యులు సభలో ఆందోళనకు దిగారు.సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి విజయ్ మాట్లాడుతూ, ఎమర్జెన్సీ సమయంలో 'మిసా' చట్టం కింద స్టాలిన్ అరెస్ట్ అయిన ఉదంతాన్ని ప్రస్తావించారు. ఈ క్రమంలో తన కుడి అరచేతిని దవడకు ఆనించి మాట్లాడటం వివాదాస్పదమైంది. అత్యవసర పరిస్థితి కాలంలో పోలీసుల దాడిలో స్టాలిన్ దవడ పగిలిందన్న విషయాన్ని ముఖ్యమంత్రి ఎగతాళి చేశారని డీఎంకే నేతలు ఆరోపించారు.ముఖ్యమంత్రి విజయ్ వ్యాఖ్యలను సభాపతి రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ డీఎంకే ఎమ్మెల్యేలు స్పీకర్ జేసీడీ ప్రభాకర్ చాంబర్ ఎదుట బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో మార్షల్స్ వారిని బలవంతంగా బయటకు పంపాల్సి వచ్చింది. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ఇతరుల శారీరక స్థితిని హేళన చేయడం అత్యంత దారుణమని సీపీఎం నేత పి. షణ్ముగం ఖండించారు. ఈ వివాదంపై ముఖ్యమంత్రి విజయ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ప్రసంగించే క్రమంలో అనుకోకుండా నా బాడీ లాంగ్వేజ్ అలా వచ్చింది తప్ప, అది ఉద్దేశపూర్వకంగా చేసింది కాదు. వ్యక్తిగతంగా ఎవరినీ కించపరిచే ఉద్దేశం నాకు లేదు. దీనిని హేళనగా భావించవద్దని కోరుతున్నాను" అని ఆయన తన పోస్టులో వివరణ ఇచ్చారు. అయితే, ముఖ్యమంత్రి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించేందుకు స్పీకర్ ప్రభాకర్ నిరాకరించారు. మరోవైపు, స్టాలిన్‌ను అసలు 'మిసా' కింద అరెస్ట్ చేయలేదని, అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారనే కారణంతోనే అరెస్ట్ చేశారని రాష్ట్ర మంత్రి సీటీఆర్ నిర్మల్ కుమార్ వాదించారు. ఈ పరిణామాల నేపథ్యంలో, అసెంబ్లీ తన గౌరవ మర్యాదలను కాపాడుకుంటూ నడుస్తోందా? అని ఎం.కె. స్టాలిన్ ప్రశ్నించారు.



# జిల్లా కలెక్టరేట్ ఆవరణలో వివిధ పార్టీల నాయకులతో ఈవీఎం ఓటింగ్ మిషన్ల పరిశీలన





**నల్లగొండ సెప్టెంబర్ 8 విజయ కెరటం ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన ఎన్నికల గోదామును జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి మంగళవారం పరిశీలించారు. వివిధ పార్టీల తరపున హాజరైన ప్రతినిధుల సమక్షంలో ఈ వి ఎం గోదామును తెరిపించి గోదాంలో భద్రపరిచిన ఈ వి ఎం లు,వివి ప్యాడ్లు చూపించారు. ఈవీఎం గోదాం వద్ద భద్రత, ఇతర విషయాలను జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్దేశించిన సమయాలలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్లు పరిశీలించడం తెలిసిందే. ఇందులో భాగంగానే ఈ వి ఎం గోదామును పరిశీలించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎండి ముంతాజ్ అలీ, బిజెపి నుండి పి.లింగస్వామి, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి అద్దంకి రవి, బీఎస్పీ నుండి ఆర్ .రవిశంకర్, టిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, సిపిఐ ఎం నుండి సైదులు, టిడిపి నుండి తేలు అన్న రవి, ఏఐఎంఐఎం నుండి కాజా గౌస్ మోహియుద్దీన్ లు ఉన్నారు

# జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సర్ ప్రక్రియపై వివిధ పార్టీ నాయకులతో సమావేశం






**నల్లగొండ సెప్టెంబర్ 8 విజయకేరటం ప్రతినిధి**

పారదర్శక ఓటరు జాబితా రూపొందించడమే ఎన్నికల సంఘం ముఖ్య ఉద్దేశమని ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు మరియు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఏ.శ్రీదేవసేన అన్నారు.మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్), ఓటరు జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధుల తో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు.సర్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియ పై ముందుగా ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ జాబితా పరిశీలకు రాలకు వివరిస్తూ నల్గొండ జిల్లాలో జిల్లా యంత్రాంగం, సర్ ప్రక్రియను సవ్యంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నారని ,ఎలాంటి ఇబ్బంది లేదని, సర్ లో భాగస్వాములైన జిల్లా కలెక్టర్ మొదలుకొని కిందిస్థాయి బిఎల్ఓ వరకు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. అయితే మ్యాపింగ్ కానీ, పేర్లు, చిరునామా,తదితర విషయాలలో తేడాలున్న ఓటర్లకు జారీచేసిన నోటీసుల విషయంలో బిఎల్ఓ లకు సరైన అవగాహన లేనందువల్లా ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నోటీసులకు సమర్పించే ధ్రువపత్రాలు అలాగే ఓటర్లకు ఉన్న అపోహలను తొలగించడం, తదితర విషయాల్లో వార్తాపత్రికలు, స్థానిక ఛానల్స్ ద్వారా అవగాహన కల్పిస్తే బాగుంటుందని, 80 సంవత్సరాలకు పైబడి నోటీసు అందుకున్న ఓటర్లకు వారి ఇంటి దగ్గరే విచారణ నిర్వహిస్తే బాగుంటుందని ,రెండు ఓట్లు ఉన్న వారిని తొలగించి ఒకే చోట ఓటు హక్కు కల్పించాలని, ఓటరు జాబితా పరిశీలకు రాలి దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం ఓటరు జాబితా పరిశీలకురాలు దేవసేన మాట్లాడుతూ సర్ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాను పూర్తి పారదర్శకంగా తయారు చేయాలన్నదే ఎన్నికల సంఘం ఉద్దేశమని, ఇందులో భాగంగా అర్హులైన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో ఉండాలని, అలాగే అర్హత లేని వారు జాబితాలో ఉండకూడదని, ఈ విషయంలో అధికారులతో పాటు, రాజకీయ పార్టీల ప్రతినిధులు కలిసి పని చేస్తే సాధ్యమవుతుందని అన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు వారికి సంబంధించిన దృవపత్రాలను బిఎల్ఓ లకు సమర్పించే విషయంలో బిఎల్ఓ, బిఎల్ఏ ఇద్దరు కలిసి నోటీసు జారీ చేసిన వారి వద్దకు వెళ్లి ఎలాంటి ధ్రువపపత్రాలు కావాలో ముందే తెలియజేయాలని, మ్యాపింగ్ కాని , జాబితాలో పేరు ఉండి చిరునామా దొరకనీ , సరైన ధృవపత్రాలు లేని వారి విషయంలో పేరు పేరును జాగ్రత్తగా పరిశీలించి వారితో సంబంధం ఏర్పరచుకొని వారి సమస్యను పరిష్కరించేలా ఈఆర్వో,ఏ ఈ ఆర్ ఓ లు చర్యలు తీసుకోవాలన్నారు .నోటీసులకు జారీ చేసిన వారి కి నిర్వహించే హియరింగ్ కేంద్రాల వద్ద బిఎల్వోలు, అలాగే రాజకీయ పార్టీల తరఫున వారి ప్రతినిధులు ఉంటే అర్హులైన ఏ ఒక్కరి పేరు జాబితా నుండి తొలగిపోవడానికి అవకాశం లేదని చెప్పారు. ఈఆర్వో, ఏఈఆర్వోలు ప్రతి బిఎల్ ఓ తో వారి పరిధిలో జారీ చేసిన నోటీసులు ,అందుకున్న వారి వివరాలు, అలాగే నోటీసులకు సమాధానం ఇస్తూ ధ్రువపత్రాలు సమర్పించిన వారు, నోటీసులకు సమాధానం లేని రాని వారి విషయంలో తీసుకుంటున్న చర్యలు, నోటీస్ అందుకున్న ఓటర్లు ఎలాంటి ధ్రువపత్రాలు సమర్పిస్తున్నారు అన్న విషయాలపై క్షుణ్ణంగా సమీక్షించాలన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైతే ఒకటికి రెండుసార్లు అవగాహన కల్పించాలని ,బిఎల్ఓ స్థాయిలో ఎవరు నిర్లక్ష్యంగా ఉండవద్దని, అలా ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఒక ఓటర్ కు రెండు చోట్ల ఓటు హక్కు లేకుండా నోటీసు జారీ చేసి ఒక చోటే ఓటు హక్కు ఉండేలా చూడాలని, సర్ ప్రక్రియలు ఎక్కడైనా సమస్యలు ఉంటే అలాంటి వాటిని రాజకీయ పార్టీల ప్రతినిధుల దృష్టికి కూడా తీసుకువెళ్లి పరిష్కరించాలని చెప్పారు. ఎన్నికల జాబితా తయారీ అనుమానాస్పద కార్యక్రమం కాదని,పూర్తి పారదర్శకంగా, అందరికీ తెలియజేసి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, సర్ ప్రక్రియ పూర్తి ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతుందన్నారు . జాబితా తయారీలో ఈ ఆర్వోలు, ఏ ఈ ఆర్ వో లు పూర్తి జాగ్రత్తగా ఉండాలని, అలాగే పార్టీల ప్రతినిధుకలిసి పని చేస్తే తప్పులు లేని జాబితా తయారవుతుందని చెప్పారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ సర్ ప్రక్రియలో భాగంగా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. పోలింగ్ కేంద్రాలు, ఓటర్లు, నియోజకవర్గాలు, ఈఆర్వోలు,ఏ ఈ ఆర్ ఓ లు, బిఎల్ఓ,బి ఎల్ ఏ నియామకం, సర్ లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని వివరాలన్నింటినీ వివరించారు. జిల్లాలో రేషనలైజేషన్ తర్వాత 1861 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రానికి బిఎల్ఓ ను నియమించడం జరిగిందని, అలాగే 5889 మంది బిఎల్ఏలు ఉన్నారని ,15,16,253 మంది ఓటర్లు ఉండగా, 13 లక్షల, పదహారువేల, 860 మంది ఓటర్ల మ్యాపింగ్ జరిగిందని, 13,57,618 ఎన్యుమరేషన్ ఫామ్స్ ను డిజిటలైజేషన్ చేశామని, జిల్లాలో మహిళా పురుష ఓటర్ల నిష్పత్తి1017 గా ఉందని,762 మంది సీనియర్ సిటిజన్లు, 28,718 దివ్యాంగ ఓటర్లు ఉన్నారని, మ్యాపింగ్ కానీ, ఓటరు జాబితాలో చిరునామా, వయసు తదితర విషయాలలో తేడాలున్న 2,28,939 మంది ఓటర్లను గుర్తించి వారికి నోటీసులు జారీ చేశామని, విచారణ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు. నోటీసుల జారీ , హియరింగ్ పై ఈనెల 5,6 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ,దేవరకొండ సబ్ కలెక్టర్, ఐఏఎస్ అధికారి కరోలిన్ చింగ్ థియాన్ మావి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఈఆర్వోలు,ఏ ఈ ఆర్ ఓ లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎం ఐ ఎం గౌస్ మోహియుద్దీన్, బిజెపి నుండి పి. లింగస్వామి, బిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, కాంగ్రెస్ నుండి ఎండి ముంతాజ్ అలీ, సిపిఎం నుండి సైదులు, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి రవి, బీఎస్పీ నుండి రవిశంకర్, ఈ సమావేశానికి హాజరయ్యారు.

## సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి కమిషనర్

**నల్లగొండ సెప్టెంబర్ 8 విజయ కెరటం ప్రతినిధి**

సర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు ఎలాంటి ధ్రువపత్రాలు సమర్పించాలో ముందే వారికి తెలియజేస్తే హియరింగ్ ప్రక్రియ సులభంగా పూర్తవుతుందని నల్గొండ జిల్లా ఎన్నికల ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర ఉన్నత విద్య కమిషనర్ ఏ. శ్రీదేవసేన అన్నారు.మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, కేతేపల్లి మండలం కొర్లపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన 287, 88 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి సర్ క్రియను పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో బి ఎల్ ఓ, బిఎల్ఏలతో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్ల సంఖ్య, మ్యాపింగ్ కానీ ఓటర్లు, జాబితాలో తేడాలున్న ఓటర్లకు జారీ చేసిన నోటీసులు, హియరింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఓటరుకు నోటీసు ఎందుకు వెళ్లిందో, అందుకు ప్రతిగా వారు ఎలాంటి దృవపత్రాలు సమర్పించాలో హియరింగ్ కి ముందే తెలియజేస్తే హీయరింగ్ రోజు వాటిని తీసుకొని హాజరవుతారని అన్నారు. ఈ విషయంలో స్థానిక సర్పంచ్, బిఎల్ఏలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. నోటీసుల ప్రక్రియ సవ్యంగా నిర్వహించేందుకు బిఎల్ఏలు ,బిఎల్వోలు ఇల్లిల్లు తిరగాలని ,అప్పుడే నోటీసులు జారీ చేసిన వారందరి సమస్యను సులభంగా పరిష్కరించవచ్చని తెలిపారు .నోటీసులు జారీ చేసిన అనంతరం బిఎల్వోలు నోటీసు అందుకున్న ఓటర్లు అడిగితే ఎలాంటి దృవపత్రాలు కావాలో చెప్పగలిగే స్థాయిలో ఉండాలన్నారు. నోటీసులు జనరేట్ అయిన వారందరికీ జారీ చేయాలని,అనవసరంగా దగ్గర పెట్టుకోవద్దని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఈ ఆర్ ఓ ఎస్ డిసి రమాదేవి, తహసిల్దార్ రమాదేవి, సర్పంచ్ కే. సైదిరెడ్డి, బిఎల్ ఓ ,బి ఎల్ ఏ లు, తదితరులు ఉన్నారు.

## స్పీకర్ పై బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలు బాధాకరం

- ఇప్పటికీ దళితులపై ఇంత వివక్షపూరిత ధోరణి ఉండటం అన్యాయం
- తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకురాలు సూరారపు కృష్ణవేణి

**హైదరాబాద్ : సెప్టెంబర్ 8 విజయ కెరటం ప్రతినిధి**




అసెంబ్లీ సమావేశాల తొలి రోజునే సభ ఆవరణలో జరిగిన సంఘటనలు జుగుప్సాకరంగా ఉన్నాయని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకురాలు సురారపు కృష్ణవేణి ఆవేదన వ్యక్తం చేశారు. బంజారాహిల్స్ లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ ను అవమానించేలా బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలను తెలంగాణ రక్షణ సేన తీవ్రంగా ఖండిస్తోందన్నారు. స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లైనా దళితులు ఎంత ఉన్నత పదవుల్లో ఉన్నా వారిపట్ల వివక్షపూరిత ధోరణి చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్ పై బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఆవరణలో బీఆర్ఎస్ మహిళ శాసన సభ్యులపై పోలీసులు వ్యవహరించిన తీరు దుర్మార్గంగా ఉందన్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలకు వేదిక కావాల్సిన శాసన సభ ఔచిత్యాన్ని అధికార, ప్రతిపక్ష పార్టీలు దెబ్బ తీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పై వివక్ష పోవాలంటే సామాజిక న్యాయ తెలంగాణతోనే సాకారమవుతుందన్నారు. సామాజిక న్యాయ తెలంగాణ సాధన కోసం తమ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల కవిత సంకల్పం తీసుకొని పోరాడుతున్నారని తెలిపారు.

## కాశీబుగ్గ జంక్షన్‌ను విస్తరించి అభివృద్ధి చేయాలి

- కమిషనర్ టి. వెంకన్నకు వినతిపత్రం అందజేసిన జన్ను భాస్కర్, బస్వరాజ్ కుమార్

**వరంగల్, విజయ కెరటం సెప్టెంబర్ 9:**



వరంగల్ నగరంలోని కాశీబుగ్గ జంక్షన్‌ను గత మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ప్రకారం విస్తరించి, గ్రీనరీ ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ జన్ను భాస్కర్, మాజీ కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్లు వరంగల్ మహా నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. కాశీబుగ్గ జంక్షన్‌కు లి"అంబేద్కర్ మార్గ్"లిగా నామకరణం చేసి, బోర్డు ఏర్పాటు చేయాలని వారు కోరారు. అలాగే జంక్షన్ విస్తరణ, గ్రీనరీ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కమిషనర్‌ను విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రతిమకు నివాళులర్పించారు. అనంతరం శాలువాతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులు, వ్యాన్లు, ఆటోలపై సమగ్ర తనిఖీలు చేయాలి

**రవాణా అధికారికి వినతి పత్రం అందజేసిన విద్యార్థి సేన నాయకులు**

**సూర్యాపేట (విజయ కెరటం స్టేట్ బ్యూరో గౌస్)**



విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని సూర్యాపేట జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలకు సంబంధించిన బస్సులు, వ్యాన్లు, ఆటోలు మరియు ఇతర విద్యార్థుల రవాణా వాహనాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ లంబాడి విద్యార్థి సేన నాయకులు సూర్యాపేట జిల్లా రవాణా అధికారి ఎం. పురుషోత్తం రెడ్డితో పాటు రవాణాశాఖ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను తరలించే వాహనాలకు ఫిట్‌నెస్, పర్మిట్, ఇన్సూరెన్స్, పీయూసీ వంటి పత్రాలు సక్రమంగా ఉన్నాయా లేదా తనిఖీ చేయాలని కోరారు. అదేవిధంగా వాహనాల్లో విద్యార్థులను పరిమితికి మించి ఎక్కించడం, చిన్న పిల్లలను సరైన అటెండర్లు/ఆయమ్మలు లేకుండా తరలించడం, సరైన శిక్షణ మరియు అర్హతలు లేని డ్రైవర్లతో వాహనాలు నడపడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.బస్సులు, వ్యాన్లలో బ్రేకులు, టైర్లు, స్టీరింగ్, లైట్లు, ఇండికేటర్లు, మిర్రర్లు, డోర్ లాక్స్, ఎమర్జెన్సీ ఎగ్జిట్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, కిటికీలకు రక్షణ గ్రిల్స్/మెష్, జీపీస్ , సీసీటీవీ తదితర భద్రతా ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. పేపర్లలో ఫిట్‌నెస్ ఉన్నట్లు చూపించడం మాత్రమే కాకుండా, వాహనం వాస్తవ పరిస్థితిని కూడా అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించాలని కోరారు. అలాగే విద్యాసంస్థల వాహనాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రాణ భద్రతకు సంబంధించిన అంశం కావడంతో రవాణాశాఖ అధికారులు ఈ విషయంపై సమగ్రంగా విచారణ చేసి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని లంబాడి విద్యార్థి సేన నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి విద్యార్థి సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బానోత్ హరీష్ నాయక్, ఉపాధ్యక్షుడు లకావత్ వీరన్న నాయక్, రాష్ట్ర నాయకులు రవి నాయక్, సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఫోటో క్యాప్షన్ విద్యార్థుల భద్రతపై సూర్యాపేట జిల్లా రవాణా అధికారి ఎం. పురుషోత్తం రెడ్డితో పాటు రవాణాశాఖ అధికారులను కలిసి వినతిపత్రం అందజేస్తున్న లంబాడి విద్యార్థి సేన నాయకులు.

## దొంగతనం కేసులో నిందితుడికి 2 సంవత్సరాల జైలు శిక్ష -- రూ.500 జరిమానా ..

**నల్లగొండ సెప్టెంబర్ 8 విజయ కెరటం ప్రతినిధి**

నల్లగొండ II టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దొంగతనం కేసులో నిందితుడికి 2 సంవత్సరాల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ గౌరవనీయ III అదనపు జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, నల్లగొండ న్యాయమూర్తి గారు తీర్పు వెలువరించారని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, IPS తెలిపారు. కేసు వివరాల ప్రకారం.. నల్లగొండ II టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన గృహ నిర్మాణ దశలో ఉన్న ఇళ్లలో ఎలక్ట్రిక్ వైర్లు, ఇతర సామాగ్రిని దొంగతనం చేసిన ఘటనపై క్రైమ్ నం.58/2026, U/s 305(a) బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో గుంటి సుని, తండ్రి: యాకోబు, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: ఎలక్ట్రీషియన్, పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ నిందితుడిగా ఉన్నాడు. ఈ కేసుకు సంబంధించిన CC No.621/2026గా కోర్టులో విచారణ జరిగింది.ఈ కేసును శ్రీ వై. సైదులు, SIP, నల్లగొండ II టౌన్ పోలీస్ స్టేషన్ దర్యాప్తు చేసి, నిందితుడిపై తగిన ఆధారాలతో ఛార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేశారు.కోర్టు విచారణలో నేరం రుజువు కావడంతో నిందితుడికి 2 సంవత్సరాల సాధారణ జైలు శిక్ష మరియు రూ.500 జరిమానా విధిస్తూ గౌరవనీయ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 15 రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి, కోర్టులో కేసు పటిష్టంగా నిలిచే విధంగా కృషి చేసిన దర్యాప్తు అధికారి వై. సైదులు, APP ఎన్. కృష్ణయ్య, DCRB CI శ్రీను నాయక్, కోర్టు డ్యూటీ అధికారి పి. వెంకటేష్, లైజన్ అధికారులు హెచ్.పి. నరేందర్, రాజ ఎన్. మల్లికార్జున్ మరియు సంబంధిత పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, IPS ప్రత్యేకంగా అభినందించారు.

విజయకెరటం
తెలుగు దినపత్రిక

# సూర్యాపేట రైల్వే ఉద్యమానికి 'లక్ష పోస్టకార్డులు ప్రధానికి

**సూర్యాపేట (విజయ కెరటం స్టేట్ బ్యూరో గౌస్)**

హైదరాబాద్ నుంచి సూర్యాపేటకు సాధారణ రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట రైల్వే సాధన సమితి చేపట్టిన 'లక్ష పోస్ట్‌కార్డుల ఉద్యమం'కు ఉపాధ్యాయ వర్గాల నుంచి మద్దతు లభించింది. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు తీకుళ్ళ సాయిరెడ్డి ఈ ఉద్యమానికి తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి స్వయంగా పోస్ట్‌కార్డు రాసి సూర్యాపేట ప్రజల రైల్వే ఆకాంక్షను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. సూర్యాపేటకు హైదరాబాద్ నుంచి రైలు మార్గం కావాలన్నది ఈ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష అని సాయిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న సూర్యాపేటకు నేరుగా రైల్వే అనుసంధానం లేకపోవడం ప్రజలకు తీవ్ర లోటుగా ఉందన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, వ్యవసాయ అవసరాలతో నిత్యం హైదరాబాద్‌కు రాకపోకలు సాగించే వేలాది మంది ప్రజలకు రైలు సౌకర్యం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజల ఆకాంక్షను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఒక లక్ష మంది ప్రజలతో ప్రధానమంత్రికి పోస్ట్‌కార్డులు పంపించాలన్న రైల్వే సాధన సమితి నిర్ణయం వినూత్నమైన ప్రజాస్వామ్య ఉద్యమమని ఆయన అభినందించారు. ఒక ప్రాంత అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాన్ని సాధించేందుకు ప్రజలను భాగస్వాములను చేస్తూ ఉద్యమాన్ని నిర్మించడం అభినందనీయమన్నార."సూర్యాపేటకు హైదరాబాద్ నుంచి రైలు మార్గం కావాలని ప్రధానమంత్రి కి లక్ష పోస్ట్‌కార్డుల ఉద్యమం ద్వారా విజ్ఞప్తి చేస్తున్న రైల్వే సాధన సమితికి నా అభినందనలు. ఈ ఉద్యమానికి నేను కూడా మద్దతుగా ప్రధానమంత్రి కి పోస్ట్‌కార్డు రాస్తున్నాను" అని సాయిరెడ్డి పేర్కొన్నారు.సూర్యాపేట రైల్వే సాధన ఉద్యమం ఏ ఒక్క సంఘానికో, వ్యక్తికో పరిమితమైనది కాదని, ఇది జిల్లా ప్రజల సమష్టి ఆకాంక్షగా మారాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు, వ్యాపారులు, కార్మికులు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఒక్కొక్కరి చేతిలోని చిన్న పోస్ట్‌కార్డు లక్ష గొంతుకలుగా మారి ఢిల్లీకి సూర్యాపేట ప్రజల ఆకాంక్షను వినిపించగలదని, ప్రజల నుంచి ఎంత విస్తృతమైన స్పందన వస్తే రైల్వే మార్గం అవసరాన్ని కేంద్ర ప్రభుత్వం అంత బలంగా గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.సూర్యాపేట జిల్లా ప్రజల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్--సూర్యాపేట రైల్వే మార్గం సాధన కోసం జరుగుతున్న ప్రజాస్వామ్య పోరాటానికి తన మద్దతు కొనసాగుతుందని తీకుళ్ళ సాయిరెడ్డి స్పష్టం చేశారు.




## వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ

**నల్లగొండ సెప్టెంబర్ 8 విజయ కెరటం ప్రతినిధి**

వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి – జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ వినాయక చవితి ఉత్సవాలకు జిల్లాలో డి.జె ఏర్పాటుకు అనుమతులు లేవులి ప్రజలకు,వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా విగ్రహాలను రోడ్డు కు ఇరుపక్కల ప్రతిష్టించుకోవాలి సోషల్ మీడియా పై ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు వినాయక విగ్రహాల ఏర్పాటు చేయుటకు నిర్వాహకులు https://policeportal.tspolice.gov.in/index.htm నందు వివరాలు పొందుపరచాలి .

ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించాలి..

రానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో శాంతియుత వాతావరణం భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలకు ఇబ్బంది కలిగించే అధిక శబ్దం కలిగించే లౌడ్ స్పీకర్లు,డి.జె లకు అనుమతి లేదని జిల్లా ఎస్పి గారు ఒక ప్రకటనలో తెలిపారు. డి.జే నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినాయక మండపల వద్ద గాని ఊరేగింపులకు గాని డి.జేలు ఏర్పాటు చేయకూడదని అన్నారు.గణేష్ విగ్రహాల వద్ద నిర్వాహకులు స్పీకర్లను తక్కువ సౌండ్ తో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని, ఎవరైనా నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలకు మరియు ఇతర ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలిగేలా చేయరాదు అన్నారు.మండప నిర్వాహకులు ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా విగ్రహాలను రోడ్డు కు ఇరుపక్కల ప్రతిష్టించుకోవాలనీ సూచించారు.సోషల్ మీడియాలో ఇతర మతాల వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవని సోషల్ మీడియా పై ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మండప నిర్వహుకులు అవసరమైన అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలని కోరారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేయుటకు నిర్వాహకులు https://policeportal.tspolice.gov.in/index.htm నందు వివరాలు పొందుపరిచి అప్లికేషన్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని సూచించారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి చూచనలు పాటిస్తూ సహకరించగలరని కోరారు.

గణేష్ మండప నిర్వాహకులు పాటించవలసిన నిబంధనలు:

మండపం ఏర్పాటు చేయు స్థలం వారి యాజమానుల అనుమతులు తీసుకోవాలి.

గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి.

షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరు ఉపయోగించాలి.

గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి.

గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.

గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో మంచి నాణ్యత గల స్టేజ్ మరియు షెడ్ ఏర్పాటు చేయవలెను.

గణేష్ మండపంలో 24 గంటలు ఇద్దరు వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి.

గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకుని, మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు



చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.

గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం.

విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం సూచనలు చేస్తారు.

ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు విదిగా ఏర్పాటు చేసుకోవాలి.


మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 112 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.

సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదు, ఎవ్వరికైనా ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 112 కి సమాచారం అందించాలి.

## వరకట్న వేధింపులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులో ముగ్గురికి 3 సంవత్సరాల 6 నెలల జైలు శిక్ష ..

**నల్లగొండ సెప్టెంబర్ 8 విజయ కెరటం ప్రతినిధి**

నల్లగొండ జిల్లా నిడమనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన వరకట్న వేధింపులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులో ముగ్గురు నిందితులకు గౌరవ ప్రత్యేక సెషన్స్ కోర్టు 3 సంవత్సరాల 6 నెలల జైలు శిక్షతో పాటు మొత్తం రూ.6,000/- జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు.కేసు వివరాల ప్రకారం.. నిదమనూరు పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 45/2023గా కేసు నమోదు కాగా, తదుపరి సాజ.చీశీ.34/2024గా కోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో నిందితులుగా కారంపూడి శ్రీను (31), కారంపూడి ఉషారాణి (57), కారంపూడి సత్యనారాయణ (63) ఉన్నారు.ఈ కేసులో గౌరవ ప్రత్యేక సెషన్స్ జడ్జి ఫర్ ఎస్సీ/ఎస్టీ, కమ్ II అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, తీర్పు వెలువరించారు. IPC సెక్షన్లు 323, 504, 494 కింద నిందితులు 1 నుంచి 3 వరకు నిర్దోషులుగా తేలడంతో వారిని ఆ అభియోగాల నుంచి నిర్దోషులుగా ప్రకటించారు. అయితే IPC సెక్షన్ 498–ూ మరియు SC/ST (POA) Act–1989 సెక్షన్ 3(1)(తీ)(ం) కింద నిందితులు దోషులుగా నిర్ధారించారు. IPC 498-A కింద ఒక్కొక్కరికి 3 సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, రూ.1,000/- జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 15 రోజుల సాధారణ జైలు శిక్ష విధించారు. అలాగే SC/ST (POA) Act కింద ఒక్కొక్కరికి 6 నెలల సాధారణ జైలు శిక్ష, రూ.1,000/- జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 15 రోజుల సాధారణ జైలు శిక్ష విధించారు.మొత్తంగా ఒక్కొక్క నిందితుడికి 3 సంవత్సరాల 6 నెలల జైలు శిక్ష, ముగ్గురికి కలిపి రూ.6,000/- జరిమానా విధించారు. అన్ని శిక్షలు ఏకకాలంలో అమలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి, నిందితులకు శిక్ష పడే విధంగా సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించడంలో కృషి చేసిన అప్పటి నిడమనూర్ ఎస్ఐ ఎం.శోభన్, మిర్యాలగూడ ూణూూ పి.వెంకటగిరి, అలాగే ప్రాసిక్యూషన్ తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించిన SC/ST కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్–1 శ్రీమతి ఎస్.శోభారాణి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్–1 శ్రీమతి ఆర్.అఖిల,అదేవిధంగా కేసు కోర్టు విచారణకు సంబంధించిన విధుల్లో సమన్వయంతో పనిచేసిన హాలియా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రాఘవరావు, మిర్యాలగూడ SDPO జి.రవి, నిడమనూర్ ప్రస్తుత ఎస్ఐ డి.విజయ్ కుమార్, డిసి.ఆర్బిసీఐ శ్రీను నాయక్,జణూ ఆర్.రవీందర్ రాథోడ్, లైజన్ అధికారులు హెచ్ పి.నరేందర్, PC ఎన్.మల్లికార్జున్లను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.



## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ఖండన

- తాతా మధుపై చర్యలకు కాంగ్రెస్ జిల్లా కమిటీ డిమాండ్

**వరంగల్ విజయ కెరటం సెప్టెంబర్ 08 :**



తెలంగాణ శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ గారిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15, 17 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గొర్రెకుంట క్రాస్‌రోడ్డులో భారీ ధర్నా నిర్వహించారు. మంగళవారం ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తాతా మధు వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ, తెలంగాణ శాసనసభ స్పీకర్ పదవి అత్యున్నత రాజ్యాంగబద్ధమైన పదవి అని అన్నారు. అలాంటి పదవిలో ఉన్న గడ్డం ప్రసాద్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని పేర్కొన్నారు.రాజకీయంగా విమర్శలు చేయడంలో తప్పు లేదని, అయితే రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిపై వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం సమర్థనీయం కాదని అన్నారు. తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, స్పీకర్ గడ్డం ప్రసాద్ గారికి, తెలంగాణ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో సభాపతి పదవికి ఉన్న గౌరవాన్ని ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి ప్రజాప్రతినిధి కాపాడాల్సిన బాధ్యత ఉందని అయూబ్ అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో 15, 17 డివిజన్ల అధ్యక్షులు కందుల అశోక్, పసునూరి శ్రవణ్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమురారెడ్డి, ప్రధాన కార్యదర్శి సంపత్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ పై అనిచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా**

**సూర్యాపేట (విజయ కెరటం స్టేట్ బ్యూరో గౌస్)**



దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్ నాయకులు అనుచిత వాక్యాలు తీవ్రంగా ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సీఎం కెసిఆర్, కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితులను ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసి తాను ముఖ్యమంత్రి అయ్యి రాజ్య భోగాలు అనుభవించి కోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆరోపించారు. అంతేకాకుండా దళితులను అగవరపరుస్తూ సీఎల్పీ నేత బట్టి విక్రమార్క చేసినటువంటి పాదయాత్రను హేళన చేస్తూ అగౌరపరిచారని వాక్యానించారు. దళితుల పేరు చెప్పుకొని ముఖ్యమంత్రి అయ్యి దళిత జాతికి దళిత బంధు ఇప్పిస్తామని లక్షల రూపాయలు కమిషన్ హెచ్చించి లక్షల రూపాయలు సామాన్య దళిత ప్రజల నుండి సంపాదించుకున్నారని దుయ్యబట్టారు. మరియు కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా ఇప్పటివరకు 12 కోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ ప్రజా సమస్యలపై మాట్లాడకుండా ఫామ్ హౌస్ లకే పరిమితవయ్యారని ఎద్దేవా చేశారు. మరియు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కి కాళ్లకు చెప్పులు వేసుకునే దుస్థితి లేని నాయకుడు వేలకోట్ల రూపాయలు ఎలా సంపాదించాడని ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనిచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఎమ్మెల్సీ పదవిని భర్త చేసి స్పీకర్కు క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో కాంగ్రెస్ నాయకులు దళితులు అతనికి తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, చివేంల మండల పార్టీ అధ్యక్షులు వీరన్న నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, సేవాద జిల్లా అధ్యక్షులు ఆలేటి మాణిక్యం, కౌన్సిలర్స్ కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, రాజేష్ రెడ్డి, నాగుల వాసు, వల్దాస్ రెబల్ శ్రీనివాస్, విజయ్ కుమార్,బానోత్ సైదులు నాయక్, కుంభం రాజేందర్, జ్యోతి శ్రీ విద్యా కరుణాకర్, సాజిద్ పాషా, రుద్రంగి రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణ పనులు వేగవంతం చేయాలి అదనపు కలెక్టర్

**నల్లగొండ సెప్టెంబర్ 8 విజయ కెరటం ప్రతినిధి**



ఇరిగేషన్ ప్రాజక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు మంగళవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఇప్పటివరకు భూములు ఇచ్చిన రైతులకు చేసిన చెల్లింపులు, పాసైనా అవార్డులు, తదితర వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు.భూసేకరణ పూర్తయిన ప్రాంతాల్లో అవార్డులు త్వరితగతిన పాస్ చేసి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని చెప్పారు.పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీర్లకు సూచించారు.భూసేకరణ, పరిహారం చెల్లింపులు, నిర్మాణ పనుల మధ్య సమన్వయం పెంచి నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అన్నారు.భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ (పునరావాస మరియు పునర్నిర్మాణ) కింద కల్పించాల్సిన సౌకర్యాలు, ప్రయోజనాలను వేగంగా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాజక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశానికి దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి , ఏ ఎం ఆర్ పి భూసేకరణ స్పెషల్ కలెక్టర్ డి. మాధురి ఇంజనీర్లు, అధికారులు హాజరయ్యారు.



Printed, Published Edited and Owned by MAKSOOD AHAMED MOHAMED,H.No. 5-8-222/1, Shams Nagar, BTS Nalgonda - 508 001 (Telangana State) Printed at Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA 508 001, (Telangana State), Published From: Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA - 508 001 (A.P.), Editor: MAKSOOD AHAMED MOHAMED Cell: 9908408528